




19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 1 జనవరి 2026 పేజీలు 8


### గ్యాస్ అక్రమ వసూళ్లపై

# రంగంలోకి అధికారులు...

**సూర్య కథనం కదిలించింది...**

**ఎంక్వైరీ అనంతరం చర్యలు తప్పవు..!**



గ్యాస్ వినోయోగ దారుల ఇళ్లలో నేరుగా ఎంక్వైరీ చేస్తున్న అధికారులు..




కీసరలో గ్యాస్ ఏజన్సీని తనిఖీ చేస్తున్న అధికారి శ్రీపాల్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 31):** సూర్య నేటి దినపత్రికలో ప్రచురితమైన ఎల్‌పీజీ అక్రమ వసూళ్ల కథనంపై జిల్లా పౌరసరఫరాల శాఖ స్పందించింది. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారి శ్రీపాల్ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసీ కీసర సర్కిల్ లోని కీసర డివిసన్ కేంద్రంలో లో హెచ్‌పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ శ్రీ రామలింగేశ్వర ఎంటర్‌ప్రైజెస్ కార్యాలయాన్ని బుధవారం రోజు తనిఖీ చేయడంతో పాటు, వినియోగదారుల ఫోన్ నంబర్లు సేకరించి వారికి నేరుగా కాల్ చేసి వివరాలు తెలుసుకున్నారు. అంతేకాకుండా వినియోగదారుల ఇళ్ల వద్దకు వెళ్లి గ్యాస్ సిలిండర్ సరఫరా సమయంలో అదనపు వసూళ్లపై సమాచారం సేకరించారు. డెలివరీ విధానం, వసూలు చేస్తున్న మొత్తాలపై ప్రత్యక్షంగా వివరాలను,ఆధారితంగా నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

**జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదులు వెల్లువ:**
జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో ఇదే తరహా అక్రమ వసూళ్లు కొనసాగుతున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో

మిగతా 2లో

### రైల్వే పనుల ముసుగులో

# అక్రమ మట్టి దందా...!



అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీలు..

**మేడ్చల్,మేజర్ న్యూస్ (డిసెంబర్, 31):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలో జరుగుతున్న రైల్వే స్టేషన్ విస్తరణ పనులు అక్రమ మట్టి వ్యాపారులకు కల్పతరువుగా మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రైల్వే విస్తరణలో భాగంగా తవ్వి ప్రక్కన వేసిన మట్టిని కొందరు మట్టి మాఫియా కనుసన్నల్లో అక్రమంగా తరలిస్తున్నారని వారు తెలిపారు.నిత్యం వందల సంఖ్యలో మట్టి ట్రిప్పర్లు రాత్రింబవళ్ళు అక్రమంగా ఇండస్ట్రియల్ ఏరియాలోని ప్రైవేట్ గోదాములు, వెంచర్లకు మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సంతోష్ అనే సివిల్ కాంట్రాక్టర్ ఈ అక్రమ మట్టి వ్యాపారానికి తెరలేపి, వందల ట్రిప్పర్లతో మట్టిని తరలిస్తూ భారీగా అక్రమార్జన చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై కేఎంసీ కంపెనీకి సంబంధించిన కాంట్రాక్టర్‌ను వివరణ కోరగా, తమకు ఎలాంటి సమాచారం లేదని, ఫోటోలు, వీడియోలు అందిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పడం కొసమెరుపుగా మారిందని స్థానికులు వాపోతున్నారు. కళ్లముందే మట్టిని ట్రిప్పర్లలో తరలిస్తున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. రాత్రి వేళల్లో మట్టి ట్రిప్పర్లు విచ్చలవిడిగా సంచరిస్తుండగా, ఎవరైనా ప్రశ్నిస్తే "ఇది రైల్వే పనులకు సంబంధించినది, వివరాలు వెల్లడించలేం" అంటూ దురుసుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ మట్టి తరలింపులపై

మిగతా 2లో

# పటిష్ట రక్షణ వలయంలో షాద్‌నగర్

- డిసిపి అధికాదరి నియామకంతో మార్పులు
- షాద్‌నగర్ పరిధిలోనే కేశంపేట ఠాణా
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

2 లో






2 లో

### లక్ష్యబద్ధమైన ప్రణాళికతో

# ముందుకు సాగాలి...

- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు: కలెక్టర్ మను చౌదరి



# బీజేపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

2 లో

### రైల్వే పనుల ముసుగులో

# అక్రమ మట్టి దందా...!

*మొదటిపేజీ తరువాయి...*

స్థానిక పత్రిక ప్రతినిధులు ప్రశ్నించగా, సంబంధిత కాంట్రాక్టర్ "మీపై రైల్వే కేసులు వేస్తాం" అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు సమాచారం. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి, డబిల్‌పూర్ గ్రామ పరిధిలో జరుగుతున్న అక్రమ మట్టి తరలింపులపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మట్టి వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని, పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ద

### గ్యాస్ అక్రమ వసూళ్లపై

# రంగంలోకి అధికారులు...

*మొదటిపేజీ తరువాయి...*



రామలింగేశ్వర గ్యాస్ ఏజన్సీ కార్యాలయంలో ఎంక్వైరీ చేస్తున్న అధికారి..

గ్యాస్ సరఫరా వ్యవహారంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ప్రత్యేక నిఘా విభాగం ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మండలాల వారిగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గ్యాస్ సరఫరాకు సంబంధించిన నియమాలు, నిబంధనలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నారు. అవగాహన ఫిర్యాదు వ్యవస్థపై డిమాండ్: అక్రమ వసూళ్లపై ఫిర్యాదులు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌తో పాటు సాధారణ ఫోన్ నంబర్ ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. అదేవిధంగా ప్రతి గ్యాస్ డెలివరీ వాహనంపై "ప్రభుత్వం నిర్ణయించిన ధర తప్ప అదనంగా ఏ రూపాయి కూడా చెల్లించవద్దు", "గ్యాస్ హోం డెలివరీకి అదనపు రుసుము అవసరం లేదు", "అధిక రుసుము అడిగితే వెంటనే ఫిర్యాదు చేయండి" అని స్పష్టంగా పేర్కొనే నేమ్ ప్లేట్లు ఏర్పాటు చేయాలని మీడియా ద్వారా జిల్లా ఉన్నతాధికారులను వారు విజ్ఞప్తి చేస్తున్నారు. విచారణలో సేకరించిన పూర్తి వివరాలతో నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని, ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తప్పవని జిల్లా పౌర సరఫరా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీపాల్ స్పష్టం చేశారు.

# లక్ష్యబద్ధమైన ప్రణాళికతో ముందుకు సాగాలి...

- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 31):** నూతన సంవత్సరంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖసంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం2026 సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమకంటూ స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. 2026 సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, మంచి ఆశయాలతో నిండిపోయి, సమగ్ర అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితానికి శ్రేయస్సుతో పాటు ఆనందాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే కొత్త ఏడాదిలో మరింత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు నిరంతర కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలను సంయమనంతో, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని కోరారు.

# పటిష్ఠ రక్షణ వలయంలో షాద్‌నగర్

- డిసిపి అధికాదరి నియామకంతో మార్పులు
- షాద్‌నగర్ పరిధిలోనే కేశంపేట ఠాణా
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 31): ప్రజలకు సౌలభ్యమైన పాలన, ప్రశాంత వాతావరణం వంటివాటిలో ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ ఏర్పాటు ద్వారా పలు మార్పులు రాబోతున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుదవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ ద్వారా నేరాల సంఖ్య మరింత తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వంలో పాలన సౌలభ్యం పేరుతో ఇష్టారాజ్యంగా మండలాలు, జిల్లాలు ఏర్పాటు చే శారన్నారు. అదేవిదంగా నియోజకవర్గంలోని నందిగామ, కొత్తూరు మండలాలు శంషాబాద్ జోన్‌లో కలపడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజా అవసరాలను అర్థం చేసుకుని ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ ఏర్పాటు చేయడం, షాద్‌నగర్ నియోజకవర్గానికి డిసిపి స్థాయి అధికారిని నియమించడం శుభపరిణామమన్నారు. నియోజకవర్గంలోని కేశంపేట, కొందుర్గు, చౌదరిగూడ, నందిగామ, ఫరూక్‌నగర్, కొత్తూరు మండలాలు షాద్‌నగర్ ఏసిపి అధికారి పరిధిలోనే ఉంటాయని స్పష్టం చేశారు. దీని కారణంగా పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి విలువైన సేవలు అందిస్తారన్నారు. షాద్‌నగర్ ప్రాంతం మినీ ఇండియాగా మారిందని, పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతం కావడంతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఈ ప్రాంతంలో నివసిస్తూ ఉపాధి పొందుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడ నేరాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయని, ఫ్యూచర్ సిటీ కమీషనరేట్, డిసిపి స్థాయి అధికారి నియామకం ద్వారా పూర్తిగా నేర నియంత్రణ జరుగుతుందన్నారు. కేశంపేట మండల పోలీస్ స్టేషన్ ఆమన్‌గల్ ఏసిపి అధికారి పరిధిలోనికి వెళ్లిందని మొదట్లో ప్రచారం జరిగిందన్నారు. కాని కేశంపేట పోలీస్ స్టేషన్ కూడా షాద్‌నగర్ నియోజకవర్గ జోన్‌లోనే ఉంటుందన్నారు. ఈ విషయంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి దంపతులు తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ఎమ్మెల్యేకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు.

# బీజేపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి




**మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు31):** వచ్చే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవేళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం కుండే వెంకటేష్ ఫ్రామ్ హౌస్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు టీ యదీష్ ఆధ్వర్యంలో మండలంలోని నూతనంగా ఎనికైన్న గౌరవ సర్పంచులకు, ఉప సర్పంచ్ లకు, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలు అభివృద్ధి కేంద్రం ప్రభుత్వం నిధులులతోని అభివృద్ధి జరుగుతున్నారయని అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రతి చిన్న గ్రామ పంచాయతీకీ 25 00000 లక్షల రూపాయలు , పెద్ద గ్రామ పంచాయతీలకు 50,00000 లక్షల రూపాయల నుండి 1కోటి రూపాయలవరకు వచ్చే కొత్త సంవత్సరానికి విడుదల చేసే అవకాశం ఉందని అన్నారు. గ్రామ వారిగా అభిప్రాయలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, బీజేపీ జాతీయ నాయకులు బస్వా పాపయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్ ,మండల ఎన్నికల కన్వీనర్ కాసుల అనంతయ్యగౌడ్, మిద్దె సుదర్శన్ రెడ్డి, అయిళ్ల యాదయ్య గౌడ్, మాధవ చారి, కుండే వెంకటేష్ , దెశ్యనాయక్ , కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శిలు బూత్తుల ఉపేందర్, శ్రవణ్ , డబిల్ గూడ గ్రామ సర్పంచ్ యాదమ్మా యాదయ్య, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ అండాలు కృష్ణ యాదవ్, గోల్లూరు గ్రామ సర్పంచ్ దార నర్సింహ, పెద్దమ్మ తండా గ్రామ సర్పంచ్ రవి నాయక్ , బీజేపీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, మండల నాయకులు , గ్రామ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోస కష్టపడే ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటాం

**డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్‌రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్**



**శామీర్ పేట, మేజర్ న్యూస్(డిసెంబర్31):** పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని బీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. బుధవారం అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ఆధ్వర్యంలో సంగీత్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ......ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్,గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లొంక నర్సిములు స్వగృహంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

## - మారుమోగిన అయ్యప్ప స్వాముల భజన కీర్తనలు -పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు





పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 31): పెద్దేముల్ మండల హన్మాపూర్ గ్రామానికి చెందిన తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు , మాజీ ఎంపీటీసీ సభ్యుడు లోంక నర్సిములు -లోంక నీలు స్వగృహంలో బుదవారం అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా సాగింది. స్వామి శరణు గోషలు మారుమోగాయి. పెద్దేముల్ మండల హన్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజక వర్గ ఏ - బ్లాక్ అధ్యక్షుడు , మాజీ ఎంపీటీసీ లోంక నర్సిములు -లోంక నీలు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో మాల దారణ వేసుకున్న అయ్యప్ప స్వాములు, మాజీ స్వాములు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు పడి పూజ జరిగింది. కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజక వర్గ ఏ - బ్లాక్ అధ్యక్షుడు , మాజీ ఎంపీటీసీ లోంక నర్సిములు సోదరుడు లోంక బాల్‌రాజ్ (కన్యస్వామి) మాలదారణ వేసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామిని కీర్తిస్థు స్వాములు భజన కీర్తనలతో శరణు గోషను మార్మోగించారు. లోంక నర్సిములు-లోంక నీలు , లోంక బాల్‌రాజ్ (కన్యస్వామి) -లోంక అనుసూయ కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామికి అభిషేకాలు, పూజలు గురు స్వామితో ప్రత్యేక పూజలు చేయించారు. తాండూరు, పెద్దేముల్, వికారాబాద్‌తో పాటు పలు గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గోని అయ్యప్ప పాటలు పాడారు. పడి పూజ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గోన్నారు. అనంతరం భక్తులను అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన భక్తి భావం అలవర్చుకోవాలన్నారు.అయ్యప్ప స్వామి కృపతో అందరు సంతోషంగా ఉండాలన్నారు. పూజ అనంతరం గురు స్వామి, గద స్వామి, గంట స్వామి, పేరు స్వామి, కన్యస్వామితో పాటు పలు అయ్యప్ప స్వాములకు లోంక నర్సిములు కుటుంబ సభ్యులు పాద సేవ చేసుకోన్నారు. అనంతరం తల్లి తండ్రులకు పాద సేవ చేశారు.





### పోచారం ప్రాథమిక పాఠశాల 10వ తరగతి వరకు విస్తరణ - నాయకులు పర్యవేక్షణ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని పోచారం ప్రాథమిక పాఠశాలను బుధవారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటీ బాల్ రెడ్డి, స్థానిక నాయకులు సామల బుచ్చిరెడ్డి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలను పదవ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేసిన విద్యాశాఖ నిర్ణయాన్ని వారు హర్షనీయమని అభిప్రాయపడ్డారు. సందర్శన సమయంలో ప్రధానోపాధ్యాయురాలు నాగ పావని విద్యార్థుల సంఖ్య, పాఠశాల వ్యవస్థ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాఠశాలలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ల్యాబ్‌లు, లైబ్రరీ, డైనింగ్ హాల్ వంటి మౌలిక సదుపాయాలతో పాఠశాలను 10వ తరగతి వరకు విస్తరించడం పేద, మధ్య తరగతి విద్యార్థులకు మంచి అవకాశం అని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి సమిష్టిగా ప్రతి ఒక్కరు సహకారం అందించాల్సిన అవసరం ఉందని నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆకిటి యుగేందర్ రెడ్డి, సామల సాయి నాథ్ రెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి..సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31):మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని లాల్ సింగ్ తండాలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లౌడియా బుజ్జి, వార్డు సభ్యులు రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, మాన్యా నాయక్, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

### నాగసారం గ్రామ అభివృద్ధికి సేవకురాలుగా పనిచేస్తా.సర్పంచ్ దాదాపురం అరుణమ్మ



దౌల్తాబాద్ మేజర్ న్యూస్.మండలంలోని నాగసర్ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి. చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ దాదాపురం అరుణమ్మ అన్నారు. బుధవారం నాగసారం గ్రామం లో గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామంలో సమస్యల గురించి చర్చించారు. పంచాయతీ సిబ్బందితో వీధుల్లో పరిశుద్ధ పనులు ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేయాలని చెత్తా చెదారం నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నాగసర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అరుణమ్మ తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకుని రండి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ దాదాపురం అరుణమ్మ.ఉప సర్పంచ్ పుష్పాల్ రెడ్డి. పంచా సెక్రెటరీ శ్రీశైలం డీలర్ ప్రకాష్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ విజయప్ర.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్.మండలం లోని దేవర్ పాస్లబాద్ గ్రామం లో ఇందిరమ్మ చీరలు సర్పంచ్ కూర రాజు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున ఆడబిడ్డలకు చీర పెట్టి గౌరవించాలని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రజా ప్రభుత్వం రాష్టం లో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమనికి శ్రీకారం చుట్టిందన్నారు.18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు .అదేవిదంగా అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు పిల్లలకు గర్భిణీలకు అందిస్తున్న పౌష్టిక ఆహారన్ని అందించే సేవలను సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ కూర రాజు కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు వెంకట్రాములు. ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### పోచారం డివిజన్ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు - బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్‌రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్‌రెడ్డి పోచారం డివిజన్ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల ఐక్యత, సమిష్టి కృషితోనే ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న ఆయన, కొత్త ఏడాదిలో పోచారం డివిజన్‌ను సర్వతోముఖ అభివృద్ధి దిశగా నడిపించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాల్లో యువత, మహిళలు, రైతులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కొత్త సంవత్సరంలో ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున తన వంతు కృషి కొనసాగుతుందని భరోసా ఇస్తూ, పోచారం డివిజన్ మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

### పోచారం డివిజన్ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పోచారం డివిజన్ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి కలగాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మెరుగైన ప్రజాపాలన అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని పాలన సాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తు చేసి, పోచారం డివిజన్ సర్వస్వాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్త ఏడాదిలో ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి కొనసాగిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

### మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు యాదవ్



శామీర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్31)మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు 2026 సంవత్సరంలో అంత మంచే జరగాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.,. గడచిన ఏడాది జ్ఞాపకాలతో మంచి చెడులను బేరీజు వేసుకొని నూతన సంవత్సరంలో విజయవంతంగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## గొర్రెలకు నట్టల మందులు తప్పనిసరి



కీసర,మేజర్ న్యూస్,(డిసెంబర్ 31):గొర్రెల కాపరులు తప్పనిసరిగా ముగజీవాలకు నట్టల నివారణ మందులు వేయించుకోవాలని కీసర మండల పశు వైద్యాధికారి శ్యామల సూచించారు. బుధవారం గోధుమకుంట గ్రామంలో గొర్రెల కాపరుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ శ్యామల మాట్లాడుతూ పశుపెంపకందారులు మూగ జీవాలకు నట్టల నివారణ మందులు వేయించడం ద్వారా గొర్రెల ఎదుగుదల ఉంటుందని అన్నారు. గోధుమకుంట గ్రామంలో జరిగిన నట్టల నివారణ కార్యక్రమంకు సహకరించిన గ్రామ గొర్రెల కాపర్ల సంఘం అధ్యక్షుడు చీర పాపయ్య వైద్యురాలు ప్రత్యేకంగా అభినందించారు.

సూర్య
4
గురువారం
1 జనవరి 2026

# గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించాలి : సర్పంచ్ రాజు గొల్లూరి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 31): తూఫ్రాఖుర్ధు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు సహకరించాలని సర్పంచ్ రాజు గొల్లూరి అన్నాడు. బుధవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి అనంతరం వారిని తుఫ్రా ఖుర్ధు గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.దానికి వారు సానుకూలంగా స్పందించిన ఆయన అతి త్వరలో తుఫ్రా ఖుర్ధు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు రేనట్ల రాజు, తుఫ్రా ఖుర్ధు గ్రామ యువకులు చిటికల యాదగిరి,రాఘవేందర్, హరికృష్ణ,గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు,యువ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.



# అంటరానితనాన్ని నిషేధించి, అందరూ సమానంగా కలిసిమెలిసి ఉండాలి

## డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ అబ్దుల్ అజీజ్...





శంకరపల్లి మేజర్ న్యూస్ (జనవరి 1) గ్రామాలలో అందరూ అంటరానితనాన్ని నిషేధించి, కలిసిమెలిసి సమానంగా ఉండాలని శంకర్పల్లి డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, దొంతన్ పల్లి సర్పంచ్ అబ్దుల్ అజీజ్ అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లి మండలంలోని దొంతన్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్షత నిషేధించి, అందరూ సమానంగా కలిసిమెలిసి ఉండాలని వారు అన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 17 ప్రకారం అంటరాని తనం నిషేధం, కుల వివక్షత నిషేధం పై రక్షణ కల్పిస్తుందని అన్నారు. ఎవరైనా కుల దూషణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. 1959 సంవత్సరం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు యాక్టు తీసుకొచ్చారని అన్నారు. ఎవరైనా సరే కుల దూషణకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తేజ, కార్యదర్శి కళ్యాణ్, ఉపసర్పంచ్ బాలకృష్ణ, వార్డు సభ్యులు ప్రభాకర్, అనిల్ గౌడ్, డేవిడ్, రాజు, గీతా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సామయ్య తదితరులు పాల్గొన్నారు.

# హామీని అమలు చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



ఆమనగల్లు కు ఏసీపీ కార్యాలయం మంజూరి హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు చేసి ఆమనగల్లు లో ఏసీపి కార్యాలయం ఏర్పాటు చేయడం పట్ల బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వసుపుల జంగయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇచ్చిన హామీ నీ అమలు చేయడం అభినందనీయమన్నారు. నాలుగు మండలాల కూడలి అయిన ఆమనగల్లు లో ఏసీపి కార్యాలయం ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు. గతంలో షాద్నగర్ ఏసీపీ పరిధిలో ఉన్న ఆమనగల్లు ప్రాంతాన్ని ఆమనగల్లు, తలకొండపల్లి, మాడుగుల, కేశంపేట మండలాలను కలుపుతూ ఆమనగల్లులో నూతనంగా కార్యాలయం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గజిట్ నోట్ విడుదల చేసిందని ఆయన చెప్పారు. కార్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంతంలో నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆమనగల్లు లో అన్ని డివిజన్ కార్యాలయాలతో పాటు సబ్ రిజిస్ట్రార్, సబ్ ట్రెజరీ కార్యాలయాలు ఏర్పాటు కానున్నట్లు ఆయన వివరించారు. ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకు కృషిచేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్య జీవిత బీమా కలిగి ఉండాలి

## –అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాగుల శంకర్‌గురు ప్రసాద్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) ః ప్రతి ఒక్కరు ఆరోగ్య జీవిత బీమా కలిగి ఉండాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఎల్ఐసీ ఏజెంట్ నాగుల శంకర్‌గురు ప్రసాద్ అన్నారు. చేవెళ్ల మండలం గొల్లగూడ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సాందీప అచల పరిపూర్ణ గురుమందిరం, ఎల్ఐసీ ఏజెంట్ నాగుల శంకర్‌గురు ప్రసాద్‌కు సంబంధించిన 2026నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం చేవెళ్ల ప్రెస్‌క్లబ్, బీజేపీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా, ఆరోగ్య బీమా కలిగి ఉండాలని తెలిపారు. ఆరోగ్య భీమా లేకపోవడం వల్ల కార్పోరేట్ ఆసుప్రతుల్లో వేలకు వేలు ఖర్చువుతాయని, ఆరోగ్యబీమా ఉండడం వల్ల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య భీమా, జీవిత బీమా తీసుకోవాలని సూచించారు. ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎల్ఐసీ క్యాలెండర్ ఆవిష్కరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పాత్రికేయులు గోపాల్, రాకేష్, మధు, చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, సున్నపు ప్రవీణ్, రమేష్, యాదయ్య, సత్యం, ప్రవీణ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు గౌండ్ల యాదయ్య, కృష్ణ, నాయకులు ఆశోక్, గణేష్, రాఘవేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బల్ల ఆంజనేయులు గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ధర్మా తండా గ్రామ పంచాయతీ పరిధిలో నీ తాండాలలో వీధిలైట్లు అమర్చిన సర్పంచ్..



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:31): మండల పరిధిలోని ధర్మ్యతండ లో బుధవారం నాడు ఉదయం స్థానిక సర్పంచ్ చందు నాయక్ అన్ని తాండలలో విధిలైట్లను అమర్చమని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిల్, జమున, శంకర్, అర్. అనిల్, ఆర్తి, పెంట మ్మ, బుజ్జి, శివ, మోహన్, రాజు, బాబు, హనుమంత్, రమేశ్, కరణ్, రెద్యా, కిషన్, శంకర్ మరియు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవాలకు (గొర్రెలు, మేకలకు) నట్టల నివారణ మందులు తాగించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31): మూగజీవాలకు (గొర్రెలు, మేకలు) తప్పని సరిగా నట్టల నివారణ మందులు తాగించాలని సర్పంచ్ మల్లేపల్లి బాల్‌రాజ్ తెలిపారు.బుధవారం కందుకూరు మండలంలోని మాదాపూర్,దెబ్బగూడ, అగర్‌మియాగూడ గ్రామాలలో మేకలకు,గొర్రెలకు పశుసంవర్ధశాఖ ద్వారా నట్టల నివారణ మందులు అందించారు.ఈసందర్భంగా వైద్యులు డాక్టర్ షాహిన్‌షేక్, డాక్టర్ దీప్తి, సంధ్యారాణిలు మాట్లాడుతూ...నట్టలు జీవాలను బలహీన పరుస్తాయని, సరైన పెరుగుల ఉండదని అన్నారు.నట్టల నివారణతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని,జావాలు ఆరోగ్యంగా ఉండి మంచి దిగుబడి నిస్తాయని సూచించారు.గొర్రెల, మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పలు గ్రామాలలో 2380 గొర్రెలు,290 మేకలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బూర మాధురిదిలీప్ గౌడ్, సిబ్బంది, జీవాల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ –19 హాకీ జాతీయ పోటీలకు ప్రీతి ఎంపిక



మహేశ్వరం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) 69 వ స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హాకీ అండర్– 19 జాతీయస్థాయి పోటీలకు తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని ప్రీతి ఎంపికయింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు ఏకలవ్య స్పోర్ట్స్, క్లబ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పార్టీ అసోసియేషన్ కోశాధికారి పాండురంగారెడ్డి, క్లబ్ అధ్యక్షులు సురేందర్, కార్యదర్శి రాజకుమార్, పాఠశాల పీఈటి తేజా, క్లబ్ సభ్యులు అభినందించారు జనవరి నెలలో గ్వాలియర్ నగరం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 2 నుంచి 7 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొంటుందని, అసోసియేషన్ అధ్యక్షులు కొండ విజయ్ తెలిపారు.

# అప్పారెడ్డిపల్లిలో గొర్రెలు, మేకలకు నులిపురుగుల నివారణ మందు పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం మాడ్గుల పశువైద్యులు డాక్టర్ శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాస సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు పల్లేటి జంగమ్మయాదయ్య, పల్లేటి పద్మయాదయ్య, ఉపసర్పంచ్ రజితయాదయ్యగౌడ్, వార్డుసభ్యులు, నాయకులు హాజరుకాగా జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీని సర్పంచ్ సత్యనారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకల్లో రోగనిరోధకశక్తి పెంపుకు, అంటువ్యాధులు ధరిచేరకుండ ఉండేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ఉచితంగా నులిపురుగు నివారణ మందును పశువైద్య బృందం ద్వారా నేరుగా గ్రామాలకు చేరుకొని సరఫరాగావిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జీవాల పెంపకందారులంతా సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



శామీర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్31) రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.బుధవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమని, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ లు వంగా వెంకటరమణ రెడ్డి,గడ్డం రమేష్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, బండి జగన్నాథం,కొల అంజయ్య,నేమురి విష్ణు గౌడ్,వంగా లక్ష్మా రెడ్డి,ఇద్రి రవీందర్ రెడ్డి, గోనె హనుమంత్ రెడ్డి,మర్యాల వీరేశం గుప్తా,గుర్రం బస్వా రెడ్డి, కిసరి నర్సిములు,జెర్రి పోతుల నర్సిములు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్‌లో చికిత్సే ప్రాణరక్షణ రోడ్డు ప్రమాద మరణాలు తగ్గుతాయి : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్,31): రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు (గోల్డెన్ అవర్) తక్షణ వైద్య సహాయం అందిస్తే, రోడ్డు ప్రమాద మరణాలు చాలా వరకు తగ్గుతాయని జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి, రోడ్డు సేఫ్టీ డీసీపీ మనోహర్తో కలిసి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లాలో సమస్యాత్మకంగా ఉన్న, మరమ్మత్తులు అవసరమైన రోడ్ల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,... ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని మొదటి గంటలో ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలు కాపాడే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి రూ.25 వేల నగదు బహుమతితో పాటు 'రాహ్ వీర్' ప్రశంసాపత్రం అందజేస్తామని వెల్లడించారు. గత సమావేశంలో గుర్తించిన సమస్యలు ఎంతవరకు పరిష్కారమయ్యాయో, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.అవసరమైన చోట ఎలక్ట్రిక్ పోల్స్‌ను షిఫ్ట్ చేసి రోడ్డు విస్తీర్ణం పెంచాలని, రోడ్డు ఇరువైపులా ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ను గుర్తించి అక్కడ తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలువకుండా డ్రైనేజీ సదుపాయాలు మెరుగుపరచాలని, అవసరం లేని ప్యాచ్ వర్క్‌లకు బదులుగా అవసరమైన చోట



కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. రోడ్డు సేఫ్టీ డీసీపీ మనోహర్ మాట్లాడుతూ,.. రోడ్డు ప్రమాద బాధితులకు ఏడు రోజుల పాటు నగదు రహిత ఉచిత వైద్య చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించి ప్రాణాలు కాపాడటమే ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఆర్‌టీఏ కమిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ,... రోడ్డు భద్రత మాసోత్సవాలపై ప్రజలకు అవగాహన పెంచి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హాకీంపేట, తూంకుంట ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాస మూర్తి, పోలీస్, ట్రాఫిక్ అధికారులు, నేషనల్ హైవే, వైద్య, విద్య, టీజీఎస్ఆర్‌టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కీసర శ్రద్ధ స్ఫూర్తి కళాశాలల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ముఖ్య అతిధులుగా పాల్గొన్న కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ**






కీసర,మేజర్ న్యూస్,(డిసెంబర్ 31):కీసర మండల కేంద్రంలోని శ్రద్ధ మరియు స్ఫూర్తి కళాశాలల 2026 నూతన సంవత్సర క్యాలెండర్ కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రే గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవల చేతుల మీదుగా ఆవిష్కృతమైంది. బుధవారం నాడు శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎం.డి మదార్ ఆహ్వానం మేరకు కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో కీసర శ్రద్ధ ఇంటర్, స్ఫూర్తి డిగ్రీ కళాశాలలు ఓ మార్క్ సాధించిందని పేర్కొన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయడంలో కీసర కళాశాల యాజమాన్యం కీలకపాత్ర పోషిస్తుందని కొనియాడారు కార్యక్రమంలో భాగంగా కళాశాల చైర్మన్ ఎండి మదార్ నూతన అంబేద్కర్ సంఘం కమిటికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భారత మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను తెలియజేసే ఓ పాఠ్య పుస్తకాన్ని బహుమతిగా అందించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో జరుగడంతో విద్యార్థుల కరచరనాలతో ఓ సందడి నెలకొంది. కార్యక్రమంలో రిపోర్టర్ తుడుం బాలకృష్ణ, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## పోచారం డివిజన్ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి పోచారం డివిజన్ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో శుభఫలితాలు తీసుకురావాలని, ప్రతి ఇంటికి ఆరోగ్యం, ఆనందం, శాంతి మరియు సమృద్ధి ప్రసాదించాలని ఆయన కోరారు. ప్రజల ఐక్యత మరియు సమిష్టి బాధ్యతతోనే డివిజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తు చేశారు. పోచారం డివిజన్ అభివృద్ధి ప్రయాణంలో యువత, మహిళలు, రైతులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. కొత్త ఏడాదిలో ప్రజా సంక్షేమం, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చి, పోచారం డివిజన్ అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.


## ఆలయాల అభివృద్ధికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ కృషి

### ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి నారపల్లి శ్రీశ్రీ సీతారామాంజనేయ దేవస్థానానికి రూ.40 వేల విరాళం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు ఆలయాల అభివృద్ధిని కూడా ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యంగా తీసుకొని నిరంతరం సేవలు అందిస్తోందని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్ నారపల్లిలో ఉన్న శ్రీశ్రీ సీతారామాంజనేయ దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలకు ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.40 వేల విరాళం దేవస్థాన కమిటీకీ సందీప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు మెరుగైన పూజా సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి పనులు సక్రమంగా సాగాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందజేశామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ విరాళం సహాయంతో పూజా నిర్వహణతో పాటు ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తయ్యే అవకాశం ఉందని దేవస్థాన నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ఎస్‌వైఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులు పాల్గొన్నారు.

**అంగరంగ వైభవంగా జరిగిన మహా పడి పూజ కార్యక్రమం పెద్ద సంఖ్యలో హాజరైన నేతలు, స్వాములు, తదితరులు లొంకా బాల్ రాజ్ ఆధ్వర్యంలో సాగిన పూజ**



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)తాండూరు పట్టణ సమీపంలో ని పెద్దేముల్ రోడ్డు మార్గంలో గల కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గం ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంకా నర్సిములు నివాసంలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ అంగ రంగ వైభవం గా జరిగింది లొంకా నర్సిములు సోదరుడై న లొంకా బాల్ రాజ్ ఈ పూజ కార్యక్రమం నిర్వహించారు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఈ పూజ కార్యక్రమం పూజ పాటలు, అయ్యప్ప స్వాముల అట పాటలతో హోరేతించారు. ఈ పూజ కార్యక్రమం లో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, నారాయణ రెడ్డి, లొంకా నర్సిములు, మల్లేశం, లాల్ రెడ్డి, హన్మాపూర్ గ్రామ సర్పంచ్ లొంకా రాములు, తో పాటు పెద్ద సంఖ్యలో పలువురు నేతలు. స్వాములు. మహిళలు పాల్గొన్నారు

**రాష్ట్ర వ్యవసాయశాఖ తుమ్మలను కలిసిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు మార్కెట్ యార్డు నిర్మాణానికి అనుమతులు కోరిన బుయ్యని**



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ను బుధవారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కలిశారు హైదరాబాద్ నగరంలోని మంత్రి తుమ్మల ఛాంబర్ లో కలిసి తాండూరు లోని వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణానికి అనుమతులు ఇప్పించాలి అని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వినతి మేరకు మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

## వార్డుల వారీగా ఓటర్లను సవరించాలి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో ఉన్న ఓట్ల ను వార్డుల వారిగా విభజించాలని బుధవారం మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 వ వార్డ్ చంద్రాయన్ పల్లి తండా పరిధిలో ఉన్న కాటన్ మిల్లు ఓట్లను తొలగించి తండా వారినే కొనసాగించాలని, 2 వ వార్డు ముర్తుజాపల్లి లో ఉన్న సాకిబండ తండా ఓట్ల ను తొలగించాలని, 4 వ వార్డు పరిధిలోని నుచ్చుకుంట తండాలో ఉన్న జంగారెడ్డిపల్లి గ్రామ ఓట్లను తొలగించాలని చెప్పారు. తొలగించిన ఓట్లను జంగారెడ్డిపల్లి వార్డులో చేర్చాలని, 9 వ వార్డు ఓట్లు విటాయిపల్లి లో ఉన్నాయని, విటాయిపల్లి లో ఉన్న ఓట్లను విటాయిపల్లి లోనే కొనసాగించాలని ఆయన కోరారు. అదేవిధంగా వివిధ వార్డుల్లో ఉన్న ఓటర్లను కూడా వార్డుల వారీగా విభజించాలని వినతిపత్రంలో కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు, ఖాదర్ ఖాద్రి, తోట శ్రీను,కృష్ణ నాయక్, పూసల సత్యం, మల్లేష్ నాయక్, చెన్నారెడ్డి, మైసయ్య, కుమార్ గౌడ్, శ్రీను నాయక్, ఖాదర్, హలీం, నాజర్, రఫీ, వాటర్ బాబా, మహేష్, పాత కోట రాజు, గౌస్, ఎంగలి ప్రసాద్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి...

**- ఎన్.సి.సి , కె ఎస్ ఆర్ కాంట్రాక్టర్ల లైసెన్సులు రద్దు చేయాలి - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) షాబాద్ మండల పరిధిలోని అంతారం మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం 40 ఎమ్ ఎల్ డి వద్ద మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఎన్. సి. సి, కే. ఎస్ ఆర్ కాంట్రాక్ట్ యాజమాన్యాలు సకాలంలో మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తే సిఐటియు చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులు వెంటనే స్పందించి ఎన్.సీ.సీ, కె ఎస్ ఆర్ కాంట్రాక్ట్ యాజమాన్యాల లేబర్ లైసెన్సులు రద్దు చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అంతారం నీటి శుద్ధి కేంద్రంలో 28 మందికి గాను కేవలం 15 మందితో పనులు చేయిస్తున్నారని వారిపై అధిక పని భారం పడిందని అన్నారు కార్మికులకు జీతాలు చెల్లించని పక్షంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ సీనియర్ నేతలు

★నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలె సాలయ్య కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్‌నేత బాలునాయక్ రూ. 12వేలు, కొప్పూరి నరేందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ పోలె జగన్ సోదరుడు పోలె సాలయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నేత నేనావత్ బాలునాయక్, నర్సంపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పూరి నరేందర్‌రెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి బుధవారం మృతుడి సోదరుడు పోలె జగన్, కుటుంబీకులను పరామర్శించారు. ఈసందర్భంగా బాలునాయక్ 12వేల రూపాయలు, నరేందర్‌రెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబీకులకు అందజేసి నిరుపేద దళిత కుటుంబానికి చెందిన సాలయ్య మృతి విచారకరమని, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాఘవరెడ్డి, చందునాయక్, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పోలె వెంకటయ్య బోధ్య , పెద్దయ్యయాదవ్, గోపాల్, కూన పుల్లయ్య, బుచ్చయ్య,



కాశయ్య, జగన్, ప్రశాంత్, వెంకటయ్య, ద్రోణాచారి, యం. నరేష్, కరుణాకర్‌రెడ్డి, నరేష్, బాలునాయక్, యం. శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ - చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ గుండాల అశోక్



షాబాద్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 31 ) షాబాద్ మండల కేంద్రంలో బుధవారం ఉదయం డ్వాక్రా సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గుండాల అశోక్ డ్వాక్రా మహిళలకు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే వివిధ రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు సంఘటితంగా ముందుకు సాగి కుటుంబాలతో పాటు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ జాపాల పూజహరిబాబు



కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 31): కందుకూరు మండలం బేగంపేట్ గ్రామంలో బుధవారం మహిళలకు సర్పంచ్ జాపాల పూజ హరిబాబు ఇందిరమ్మ చీరలు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళలకు చీరలు ఆత్మగౌరవాన్ని నింపుతాయని అన్నారు.ప్రతి మహిళా పొదుపులు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అర్హులైన ప్రతి మహిళకు చీరలు అందుతాయని తెలిపారు. ఈసందర్భంగా మహిళ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు, సీసీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ గ్రామపంచాయతీ క్యాలెండర్ ఆవిష్కరణ




షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో సర్పంచ్ పామెన నర్సింలు ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ పాలకవర్గం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పామెన నర్సింలు మాట్లాడుతూ...గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరెట్ల సావిత్రి, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) : బ్రహ్మకుమారీస్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కొత్త సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈకార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ చేవెళ్ల శాఖ ఇంచార్జీ బాల్‌రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ మహేందర్, బ్రహ్మకుమారీస్ పాండుయాదవ్, భాగ్యలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, కమ్మెట మాజీసర్పంచ్ హన్మంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు బాయికాడి యాదయ్య, సాయి తదితరులు ఉన్నారు.

## పద్మశ్రీ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే




గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ను బుధవారం ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... పద్మశ్రీ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రతినిధి ఖ్యాతం పాపయ్య యాదవ్, ఉమామహేశ్వర్, అమరేందర్ రెడ్డి, సావర్కర్,హనుమంతు, రాజశేఖర్,రవి,భీమ్ సేన్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐకి శుభాకాంక్షలు తెలిపిన ఘనాటే రాజు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31):మైలార్ దేవ్ పల్లి నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బి సత్యనారాయణకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సామాజిక సంఘకర్త ఘనాటే రాజు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సత్యనారాయణను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

## గొల్లురు శ్రీశైలంను బీజేపీ నుండి సస్పెండ్ చేశాం :టి యాధిష్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 31): నాగారం గ్రామానికి చెందిన గొల్లురి శ్రీశైలంను బీజేపీ పార్టీనుండి సస్పెండ్ చేశామని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు టి యాధిష్ తెలిపారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి వ్యకిరేకంగా ప్రచారం చేశారని ,పార్టీ సభ్యత్వం రద్దు చేస్తూ పార్టీ నుండి సస్పెండ్ చేశామని తెలిపారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

భారతి నగర్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ శ్రీ వి. రవి కిరణ్ రెడ్డి నిర్వహించగా, ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆధర్శ్ రెడ్డి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆధర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు కేక్ కట్ చేసి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతి కాలనీ నుంచి ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే విధుల పర్యవేక్షణ, పనుల సమన్వయం, సమయపాలన బాధ్యతలు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సూపర్వైజర్లను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆధర్శ్ రెడ్డి "పారిశుద్ధ్య కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తే, సూపర్వైజర్లు మొత్తం వ్యవస్థను సమన్వయం చేస్తూ విధులు సక్రమంగా జరిగేలా చూస్తున్నారు. నగర పరిశుభ్రతలో ఇద్దరి పాత్ర కీలకం" అని అన్నారు. కార్పొరేటర్ సింధు ఆధర్శ్ రెడ్డి మాట్లాడుతూ, పారిశుద్ధ్య సిబ్బంది, సూపర్వైజర్ల సేవలకు గౌరవం ఇవ్వడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో, శ్రీమతి సత్యవతి నిర్వహణలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎల్ఐజీ కాలనీ అధ్యక్షుడు శ్రీ యాదగిరి రెడ్డి , డైరెక్టర్లు లక్ష్మణ్ , సామ్యూల్ జాన్ , మాజీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి బీఆర్ఎస్ యూత్ సర్కిల్ అధ్యక్షుడు నరసింహా యూత్ నాయకులు మహేష్ , విజయ్ రాజు పారిశుద్ధ్య సూపర్వైజర్ కేశవ్ పారిశుద్ధ్య సిబ్బంది అనిల్ గారు, జిలానీ సవిత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య కార్మికులు మరియు సూపర్వైజర్ల సేవలను గుర్తించి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచినట్లు నాయకులు తెలిపారు.

## తూప్రాన్ మున్సిపాలిటీలో నేడు ముసాయిదా

# మున్సిపల్ ఓటర్ జాబితా ప్రదర్శన

### తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి







**తూప్రాన్ మేజర్ న్యూస్**

అక్టోబర్ 1, 2025 న కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన అసెంబ్లీ ఓటరు జాబితాను ప్రాతిపదికగా తీసుకొని, రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం మున్సిపల్ ఓటర్ జాబితాను వార్డు వారీగా విభజించి, తూప్రాన్ మున్సిపాలిటీకి సంబంధించిన ముసాయిదా మున్సిపల్ ఓటర్ జాబితాను రేపు అనగా జనవరి 1, 2026 న ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించనున్నట్లు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఈ రోజు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, వార్డ్ వారిగా తయారు చేస్తున్న ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తో కలిసి పరిశీలించి, సిబ్బంది కి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 16 వార్డులకు సంబంధించి 32 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ స్టేషన్ వారీగా ఈ ముసాయిదా ఓటర్ జాబితాను ఉంచి, ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో కొత్త ఓటర్ల నమోదు గానీ, ఉన్న ఓటర్ల పేర్ల తొలగింపు గానీ జరగదని స్పష్టం చేశారు. అయితే, వార్డు వారీగా జరిగిన విభజనలో ఒక వార్డుకు చెందిన ఓటరు పేరు వేరే వార్డులో నమోదై ఉంటే, అటువంటి అంశాలపై మాత్రమే అభ్యంతరాలు స్వీకరించి, సంబంధిత విచారణ అనంతరం అవసరమైన సవరణలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలన్నింటినీ పరిశీలించిన తరువాత, తుది మున్సిపల్ ఓటర్ జాబితాను జనవరి 10, 2026 న ప్రదర్శించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు =ఊూ జయ చంద్రా రెడ్డి తెలిపారు.

## హరీష్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన తొంట కృష్ణకాంత్



**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును రామచంద్రాపురం డివిజన్ కు చెందిన బీఆర్ఎస్వీ సంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ తొంట కృష్ణకాంత్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాసనసభలో భారత రాష్ట్ర సమితి శాసనసభాపక్ష ఉపనేతగా (డిప్యూటీ ఫ్లోర్ లీడర్) గా నియమితులైన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుని తొంట కృష్ణకాంత్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే 112 బీఆర్ఎస్వీ డివిజన్ ప్రెసిడెంట్ శ్రవణ్ యాదవ్, ప్రమోద్, సురేష్, జావేద్ లు శుభాకాంక్షలు తెలిపారు.ద

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తహసిల్దార్ అశోక్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ నూతన సంవత్సర సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరం ముగిసి కొత్త సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ రైతులకు ఎలాంటి భూ సంబంధిత సమస్యలు ఎదురుకాకుండా ఈ ఏడాది రెవెన్యూ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించేలా పనిచేస్తామని ఆయన తెలిపారు. భూ వివాదాలు, పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## రామాయంపేటలో ప్రజా వేదిక.

**రామాయంపేట, మేజర్ న్యూస్**




ఉపాధి హామీ పనుల అవకతవకలపై బుధవారం రామాయంపేట ఎంపీడీవో ఆవరణలో ప్రజా వేదిక నిర్వహించారు. మండల పరిధిలోనీ అన్ని గ్రామ పంచాయతీల వారీగా. డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు నేతృత్వంలో విచారణ జరిగింది. పలుచోట్ల జరిగిన పనులు అక్రమాలపై ఫీల్ అసిస్టెంట్ నుంచి 11వేల రూపాయలు రికవరీ చేశారు. అలాగే 18వేల జరిమానా పడింది. ఉపాధి కూలీల పనుల కొలతలు,ఇతర అవకతవకలపై టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ లతో ఈ వేదిక కొనసాగింది. దీనిలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి లతోపాటు ఎంపీడీవో సాజీలుద్దిన్, హెచ్.ఆర్ రాజేందర్ రెడ్డి, అన్ని గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిధులకై ప్రభుత్వంతో పోరాడుతా



▶▶ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

▶▶ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్దే లక్ష్యం

▶▶ నాయకులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే సబిత

కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31): మహేశ్వరం నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్దే ప్రధాన లక్ష్యమని నిధులకై ప్రభుత్వంతో పోరాడుతాని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కందుకూరు మాజీ ఎంపీటీసీ సురసాని రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన గెలుపొందిన వార్డు సభ్యులు తాళ్ళ కార్తిక్, గాదె రవికుమార్,టంకరి ఉమాకాంత్‌రెడ్డి, బర్కం మంజులవెంకటేష్,ఎడ్ల సునితసుదర్శన్ ముదిరాజ్, నిమ్మ జయమ్మ మల్లారెడ్డిలు బుధవారం నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సబితారెడ్డిని కోరారు. గ్రామాల అభివృద్ధికి నిధులు వచ్చేలా ప్రభుత్వంతో పోరాడుతానని, ఎవరు అధ్యైర పడవద్దని సూచించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని ప్రభుత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని తెలిపారు. ఆమెను కలిసిన వారిలో మైనార్టీ నాయకుడు మహమద్ అజీజ్, నిమ్మ అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌లో చేరిన బీఎస్పీ జిల్లా నాయకులు

▶▶ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో చేరిక

▶▶ అభివృద్ది , సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక : గ్యార జగన్





మంచాల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 31) : మండల కేంద్రానికి చెందిన బీఎస్పీ జిల్లా నాయకులు గ్యార జగన్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ లో చేరానని జగన్ తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల మానస వినయ్, మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పందుగుల లింగం గౌడ్, గ్రామశాఖ అద్యక్షుడు రావుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గడ్డం మల్లయ్య, ఏర్పుల అశోక్, చేతాల ఈశ్వర్, గ్యార జంగయ్య, గడ్డం పాండు, బంగరిగల్ల సురేష్, గ్యార దేవదాస్, చేతల్ల జంగయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

# మహిళాభ్యుదయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

★అప్పారెడ్డిపల్లిలో మహిళాగ్రూపుల సభ్యురాండ్లకు ఇందిరమ్మ చీరల పంపిణీలో సర్పంచ్ సత్యనారాయణ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31): మహిళాభ్యుధయానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నదని మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కాస సత్యనారాయణ అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంభనకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను అమలుచేస్తూనే ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి మహిళా సంఘాలకు ఆర్టీసి బస్సులను కేటాయించి వాటి ద్వారా మరింత ఆర్థిక పురోగతి సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటునిస్తున్నట్లు తెలిపారు. అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన ఇందిరమ్మ చీరల పంపిణీని గ్రామ కార్యదర్శి వినోద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కాస సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు పల్లేటి జంగమ్మయాదయ్య, పల్లేటి పద్మయాదయ్య, పాలకవర్గసభ్యులు, స్థానికులు హాజరై మహిళా గ్రూపుల సభ్యురాండ్లకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు కాసోజు విష్ణువర్ధన్‌యారి, పల్లేటి రమేష్, శ్రీశైలంయాదవ్, తోట వెంకటయ్యయాదవ్, నాగిల్ల మహబూబ్, మేడమోని అలివేలు, పల్లేటి వెంకటయ్య, గ్రామ కార్యదర్శి వినోద్, నాయకులు కాస వెంకటయ్య, కాస శ్రీను, పాలకూర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రాథమీకోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మంగ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గణేష్, శ్రీనివాస్, విద్యార్థినీ, విద్యార్థులు సర్పంచ్ కాస సత్యనారాయణను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, నాయకులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

★ టిజిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ (శివారెడ్డిపేట్) ప్రిన్సిపల్ డి.రమాదే వి



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః 2025-26 విద్యా సంవత్సరానికి గురుకుల పాఠశాలలో చేరెందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలో 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలు కల్పి ˇస ు ు స ˇ ు ట ు ు టి జి ఎ స్ డ బ్ల్యు ఆర్ ఎ స్ (శివారెడ్డిపేట్) ప్రన్సిపల్ డి.రమాదే వి తెలిపారు. 5వ తరగతికి నూతన విద్యార్థు ఆరవ తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఖాళీ గా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నారని తెలిపారు. ప్రవే శాల కొరకు ప్రస్తుతం చదువుతున్న బోనఫైడ్, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అని చెప్పారు. ముందు కావలసిన తరగతిని ఎంపిక చేసి ప్రవేశపరీక్షకు దరఖాస్తు రుసుము చెల్లించాలని, అనంతరం ఆధార్, పుట్టిన తేదీ వివరాలతో ఆన్ లైన్ సర్వీసెస్ లేదా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు. ఐదు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు 2026 జనవరి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అనంతరం 2026 ఫిబ్రవరి 22న ఎంపిక చేసిన పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

## నవీన ఆదర్శలో నూతన సంవత్సర వేడుకలు





కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 31): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను బుధవారం జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు నూతన సంవత్సరం-2026 కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులు 2025కు గుడ్‌బై, 2026కు వెల్‌కం అకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.